అంగడక్షు:

వివాళ గ్రంధులను కాపాడుకోటంఎలా?

వివాళ గ్రంధులనే పేమిటో మనలో చాలామందికి తెలీదు. వీటిని గురించి ఈ వారం తెలుసుకుందాం.

కొన్ని రసాలను ఉత్పత్తిచేసే కర్మాగారాలు గ్రంధులు (గ్లాండ్స్). ఈ గ్రంధులలో తయారయ్యే రసాలు రెండు విధాలుగా విడుదల అయి పని చేస్తాయి. కొన్ని గ్రంధులకు నాళాలు ఉంటాయి. ఈ నాళాల ద్వారా ఆ రసాలు స్రవించి వాటి కార్యాలను నెరవేరుస్తాయి. వీటిని సనాళ గ్రంధులంటారు. మాట వరుసకు కాలేయంలో తయారయ్యే పిత్తరసం పిత్తరస నాళం ద్వారా స్రవిస్తుంది. పాంక్రియస్‌లో తయారయే రసం పాంక్రియాటిక్ డక్ట్ అనే నాళం ద్వారా చిన్న ప్రేగులలోకి స్రవించి జీర్ణ క్రియలో ఉపయోగపడుతుంది. ఇవి సనాళ గ్రంధులకు ఉదాహరణలు.

మరికొన్ని గ్రంధులకు నాళాలుండవు. వీటిని వివాళ గ్రంధులు (డక్ట్‌లెస్ గ్లాండ్స్, ఎండోక్రైన్ గ్లాండ్స్) అంటారు. వీటిలో ఉత్పత్తి అయేరసాలు నేరుగా రక్తంలోనే కలిసి పని చేస్తాయి. కాబట్టి వీటి ప్రభావం అన్ని అవయవాల మీదా ఉండే అవకాశం ఉన్నది. మనిషి భావనాశక్తికీ, వ్యక్తిత్వానికీ, ఉద్రేకాలకూ ఈ వివాళ గ్రంధుల రసాలు హార్మోన్లు తోడ్పడుతాయి.

వివాళ గ్రంధులలో ముఖ్యమైనవి పిట్యూటరీ, థైరాయిడ్, పారాథైరాయిడ్, అడ్రినల్, పెన్క్రియాస్, ఓవరీ. ఇవి ఒకదానిమీద ఒకటి ఆధారపడిఉన్నాయ్. వీటి కన్నింటికీ పిట్యూటరీ రాజు. పిట్యూటరీ గ్రంధిని వివాళ గ్రంధుల ఆర్కెస్ట్రాకు నాయకుడు అని శాస్త్రజ్ఞులు అంటారు.

పిట్యూటరీ గ్రంధి తలలో మెదడు క్రింద ఎముకలగూడు చేత రక్షింపబడి ఉంటుంది. దీనిలో పూర్వోత్తరభాగాలని రెండు ప్రత్యేకమైన భాగాలున్నాయి. శరీరం పెరుగుదలను అభివృద్ధి చేసే హార్మోను పూర్వభాగం తయారుచేసే ముఖ్యమైన రసం. ఇది తగిన మోతాదులో ఉత్పత్తి అయితే పెరుగుదల సక్రమంగా ఉంటుంది. ఈ హార్మోను ఉత్పత్తి అత్యధికమైతే మనిషి పెనుభూతాకారం విపరీతంగా పెరిగిపోతాడు. దీనిని "జైజాంటిజం" అంటారు. అలాగే ఈ రసోత్పత్తి అతి స్వల్పమైతే మనిషి మరి గుజ్జుగా తయారవుతాడు. దీనిని "డ్వార్ఫిజం" అంటారు. పిట్యూటరీలో పెరిగే దుష్ప్రభావాలు కరకరాల వ్యాధి లక్షణాలకు దారితీస్తాయి. తలపోటు, వాంతులు అధికత్వం, వగైరా లక్షణాలు రావచ్చు. పిట్యూటరీ ఉత్తర భాగంలో తయారయే హార్మోన్లు అధికమైతే, పుత్రత్రంలో చక్కెర లేకుండానే అతి మూత్రవ్యాధి సంభవిస్తుంది. గర్భాశయం సంకోచించటానికి అవసరమైన హార్మోను ఒకటి ఈ భాగంలోనే ఉత్పత్తి అవుతుంది

ముఖ్యమైన రెండవ వివాళ గ్రంధి థైరాయిడ్. ఇది గొంతు ముందు భాగంలో ఉంటుంది. అయొడిన్ అనే మూలకాన్ని దాచి శుద్ధ పరచుకుని, థైరాక్సిన్ అనే హార్మోనును ఉత్పత్తి చేసే శక్తి ఈ గ్రంధికి ఉన్నది. శరీరం పెరుగుదలా, శరీరంలో వివిధ నిర్మాణ, విచ్ఛిద్రప్రక్రియలూ దీనిమీద కొంత మేరకూ ఆధారపడి ఉటాయి. మనిషి మరుకుగా ఉండాలంటే థైరాయిడ్ చక్కగా పనిచెయ్యాలి ఈ గ్రంధి తక్కువ ఉత్పత్తి ఎక్కువైనా చిక్కే. తక్కువైనా చిక్కే, ఎక్కువైతే మనిషికి నుదెడదా, భయం, చేతులూ కాళ్ళూ వణకటం, ఎక్కువ ఆకలి వగైరా లక్షణాలు పొడసూపుతాయి. తక్కువైతే వొళ్ళు లావెక్కి, చర్మం మొద్దుబారి, వెంట్రుకలు బిరుసెక్కి, మందమతిత్వాన్ని పామలా అవతరిస్తాడు. గర్భోత్పత్తిలో పొడుదుడుకులు ఉన్నాలలో పోయినా ఒక్కొక్కప్పుడు థైరాయిడ్ గ్రంధిలో కణుతులు ఏర్పడి అందానికి విఘాతంగానూ, మెడలో వాపుగానూ, అరుదుగా మ్రింగటానికి కష్టంగానూ పరిణమిస్తాయి. థైరాయిడ్ కిరువైపులా ఉండే పారాథైరాయిడ్‌లో గ్రంధులు పారాథార్మోన్ అనే రసం ద్వారా కాల్షియం, ఫాస్ఫరస్ లవణాలు వినియోగంలో తోడ్పడుతాయి. తరువాత అడ్రినల్ గ్రంధి ఉదరకుహరంలో ఇరువైపులా మూత్రపిండానికి టోపీ పెట్టినటు ఉండే గ్రంధి దీనిలో అడ్రినలిన్ అనే హార్మోను ఉత్పత్తి అవుతుంది. ఇది కొంత వరకూ పిట్యూటరీ గ్రంధిరసోత్పత్తి మీద ఆధారపడి ఉటుంది అడ్రినల్ గ్రంధి కార్యాలు సరిగా లేకపోతే మనిషి నీరసించట బరువు తగ్గటం ద్రవాభావం అతిసారం చర్మం రంగులో అసామాన్యమైన మార్పులు రావటం సంభవిస్తాయి. ఇది ఎక్కువగా పనిచేస్తే-అంటే ఈ గ్రంధి లో కార్టిసోన్ లేర్పడితే. యుక్త వయసు రాకముందే లైంగిక లక్షణాలు ప్రారంభమవుతాయి స్త్రీలకు స్తనాలు గడ్డాలూ, మీసాలూ రావటం కళ్ళవరంలో మార్పురావటం, కండరాలు బలపటం లాంటి విపరీత లక్షణాలు వచ్చి స్త్రీని పురుషుడిలా మార్చివేస్తాయి.

లింగ గ్రంధులు కూడా వివాళ గ్రంధులే. పురుషులలోని వృషణాలూ, స్త్రీలలోని అండకోశాలూ కొన్ని హార్మోన్లను ఉత్పత్తి చేస్తాయి వుంస్త్వానికీ స్త్రైణత్వానికీ కారణాలిలే.

వివాళ గ్రంధులన్నీ కూడా ప్రత్యేక మీద ఆధారపడి వుండాలే పిట్యూటరీ తక్కువగానో పరోక్షంగానో పిట్యూటరీ మిగతా గ్రంధుల కార్యం మితి మీరితే అదుపులో ఉంచుతుంది అని మందగిస్తే ఇది తన రసాల మూలంగా ఉత్తేజాన్ని కలిగిస్తుంది.

వివాళ గ్రంధులను కాపాడుకోటం ఎక్కువ భాగం మనచేతిలో ఉన్న పని కాదు. అయినా, క్రింది సూచనలు పాటించటం మంచిది.

1. సామాన్యంగా ఆరోగ్యమైన శరీరంలోని గ్రంధులన్నీ ఆరోగ్యంగానే ఉంటాయి. ఆరోగ్య విధులనూ, ఆహార సూత్రాలనూ పాటించాలి.

2 అయోడిన్‌లోపంవల్ల థైరాయిడ్ కార్యాలు మందగించగలవు. కాబట్టి

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

నీటిలోనూ ఆహారంలోనూ అయొడిన్ లేని ప్రదేశాలలో లోపాన్ని వైద్యసలహా పొంది పూరించుకోవాలి. ఇలాంటి ప్రదేశాలు.

5. మనదేశంలో ఎక్కడ ఉన్నాయో తెలుసా?- కాశ్మీరులో ఉత్తర భాగం, పంజాబులో కాంగ్రాలోయ, అస్సాంలో భాగం, బూపాయి పర్వత శ్రేణులు, ఉత్తర ప్రదేశ్‌లో ఉత్తర తరాయ్ జిల్లాలూ, బీహారు బెంగాలు. ఈ ప్రదేశాలలో నివసించే వారు ముందుగానే జాగ్రత్త పడటం మంచిది.

3. చర్మం దళసరిగా వెంట్రుకలు బిరుసుగా, నాలుక మొద్దుగా నొళ్ళు బరువుగా ఆకలి తక్కువగా ఉండి చురుకు తనం లేకుండా ఉంటే వెంటనే డాక్టరు దగ్గరికి వెళ్ళాలి.

4. గుండె దడ, చేతులు జారితే నేళ్ళు వొణికి పోవటం ఎప్పుడూ ఆందోళన అతి ఆకలి ఉంటూ ఉంటే వైద్య సలహా పొంది తీరాలి.

5. పిల్లలు విపరీతంగా తెండాకోయ్యలా పెరిగి పోతున్నా పెరగకుండా పొట్టగా మరిగుజ్జులా ఉండిపోతున్నా తల్లి దండ్రులు శ్రద్ధ వహించాలి.

6. కాళ్ళు చేతులూ కొంగర్లుపోయినట్లు ఉండి ఈడ్పులాగా వొచ్చినట్లయితే కాల్షియం పారాథైరాయిడ్ కు సంబంధించిన వ్యాధులు ఉన్నాయేమో రూఢి చేసుకోవాలి.

7. గొంతు బొంగురుపోయి, కంఠస్వరంలో మార్పులు వాటిల్లినా, గడ్డ మీదా పై పెదవి మీదా మామూలుకంటే విరివిగా వెంట్రుకలు పెరగటం ప్రారంభమైనా, మగరాయుడులా మారిపోయే ఇతర మార్పులవైనా ఉన్నా స్త్రీలు తక్షణం వైద్య విశారదుడి దగ్గరికి పరుగెత్తాలి.

8. జాత్య వాంఛలో హెచ్చు తగ్గులు కలిగినా జననేంద్రియాలలో ఎటువంటి మార్పులు వచ్చినా స్త్రీ పురుషులు ఆలస్యించి ఆశాభంగం పొందరాదు.

9 తలపోటు దృష్టిదోషాలు, ఒక పార్శ్వంలో ఉండే వస్తువులు కనబడకుండా దృష్టి వైశాల్యం సంకుచితం కావటం- వగైరాలకు కారణం పిట్యూటరీలో ఉండవచ్చుననే విషయం మీకు తెలుసో, తెలిదో?

10. వివాళ గ్రంధులను గురించి అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. వీటిని గురించి మానవుడు ఇంకా సమగ్ర జ్ఞానం సంపాదించలేదు. అయితే ఒకటి మాత్రం నిజం. వివాళ గ్రంధులు మానవుడికి వ్యక్తిత్వాన్నీ విశిష్టతనూ, వీరత్వాన్నీ ప్రసాదిస్తాయి. వివాళ గ్రంధుల ఆర్కెస్ట్రా సక్రమంగా పని చేస్తే నే మానవ జీవితం భావపరిపుష్టమై, ఉద్రేకపూరితమై, రసమయమై ఒప్పారగలదు.

లఢఖ్‌లో హెలికాప్టర్ చోదకుల ధైర్యసాహసాలు

(8వ పేజీ తరువాయి)

దించి ప్రాణాపాయ స్థితిలోవున్న సైనికుని వైద్యుల కప్పగించి అతని ప్రాణం కాపాడారు.

అందువల్లనే, సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న సైనికులకు యీ విమాన చోదకులంటే అంతగౌరవం. ఉన్నత పర్వత ప్రాంతాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రాణాలు ఒడి సైనికులు ప్రాణరక్షణార్థం హెలికాప్టర్లు నడుపుతున్న యీ విమాన చోదకులు అపూర్వ ధైర్య సాహసాలువిమానయాన చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖింపబడతాయి.

సైనిక కేంద్రంలో రైఫిల్ కాల్పులలో ప్రొబేషనర్లు శిక్షణ పొందుతున్నప్పటి దృశ్యాలు

పాలకోద్యోగులకు రెండవ రాలపాటు

సైనిక శిక్షణ

యుద్ధ రంగంలోని సైనికులకువారు తిరిగి వచ్చేవరకూ వారి కుటుంబాల బాగులను చూస్తారన్న హామీ యిస్తే వారు ఎంతో నిశ్చింతతో తమవిధి బాధ్యతలను నిర్వహిస్తారు, యుద్ధ రంగంలోని జవాన్ల పరిస్థితులు, ఆక్కడి పరిస్థితులు, సాయుధ దళాల వ్యవస్థీకరణలను గురించి పాలకోద్యోగులు తెలుసుకుంటే యిట్టి హామీ యివ్వడం బహు తేలిక.

ఈ కారణంగానే ఇండియన్ అడ్మిని స్ట్రేటివు సర్వీసు, ఇండియన్ పోలీస్ సర్వీసుల శాఖలకు ప్రొబేషనర్లు తమ శిక్షణలో భాగంగా ఒక సైనిక బట్టతో రెండు వారాలు పనిచేయాలని విధించబడింది. ఆ రెండు వారాలలోనూ వారికి ప్రాథమిక సైనిక శిక్షణ యివ్వబడుతుంది. సైనిక వ్యవస్థ దాని వివిధ శాఖలను గురించి వారికి ఉపన్యాసాలు యివ్వబడతాయి. సైనిక కవాతు రైఫులు, పిస్తోలు స్టెన్ తుపాకి తేలిక మరతుపాకులను ప్రేల్చడంలో కూడ వారికి శిక్షణ వుంటుంది.

కొంతమంది స్త్రీలతో సహా 90 మంది ప్రొబేషనకు ఆఫీసర్లు ఆ విధమైన శిక్షణ పొందడానికి జమ్మూ కాశ్మీరుకు వెళ్లారు: శిక్షణ చాల కఠినమైనదనీ అయితే అత్యంత ఉత్సాహకరమూ. ఆనందదాయికమూ, ఆశ్చర్యం కలిగించేదిగానూ వుందని వారన్నారు. ఈ శిక్షణ వల్ల పాలకోద్యోగులు, సైనికుల మధ్య నన్నిహితత్వం ఏర్పడి ఒకరి విషయాలు మరొకరికి అర్థమౌతాయి. ఆ తర్వాత యీ ప్రొబేషనర్లు జిల్లాలలోనూ లేక కార్యదర్శి కార్యాలయాలలోనూ ఉద్యోగాలలో నియమించినపుడులనేక యితర విధయాలతోపాటు సైనిక కుటుంబాల సంక్షేమ చర్యలను తేలికగా నిర్వహించగలుగుతారు. రెండు వారాల శిక్షణ వారికి సుకమ దృక్పథం ఏర్పడడంలో తోడ్పడగలదు.

బంకమట్టి బొమ్మలు

కైంపు వన్నె దుస్తులలో వుంది ఒక వనిత. ఆవిడ జాకెట్టు అతికినట్టు అందంగాను స్కర్ట్ పొడవుగా గంట ఆకారంలోనూ వుంది. స్కర్ట్ మీద రంగురంగుల చారలూ, వృత్తాలు అభిజాత వర్గాలకు చెందిన పాతశాలువు రవ్వన్ మహిళల లాగా ముస్తాబైవుంది అవిడ. బయట కావిడ అడుగు పెట్టిందీ అంటే తన దర్పాన్ని చూపటానికే అనుకోవాలి ఆ తీరు చూచి చంకలో ఒక పొట్టిబాతు కూడా వుంది

ఆ పక్కనే బూరె బుగ్గల సైనికుడొకడున్నాడు. తుంటిమీద హుందాగా చేతులు ఆనించి ఆయన, విధిసవడుస్తున్న వారి వంక, మరీ ముఖ్యంగా కైంపువన్నె దుస్తులలో వున్ని ఆ వనితవంక చూపులను ప్రసరిస్తున్నాడు. ఆయన దగ్గరా ఒక బాతు ఉన్నది, ఆ పక్కనే గుర్రం మీద ఒక రౌతు దౌడు తీస్తున్నాడు. పక్కన ఒక ఆవు, ఒక కుక్క, ఒక గొర్రె ఉన్నాయి. ఇవన్నీ ఏమిటి? రంగురంగులలో ప్రకాశిస్తున్న బంకమట్టిబొమ్మలు

ఆవనిత బొమ్మను తీసుకొని బాతు దగ్గర నోరు పెట్టి ఊదండి. ఈల మ్రోగుతుంది. ఈ బొమ్మ ఒక బంకమట్టి ఈల జానపద రీతికి చెందిన రవ్వన్ గ్రామీణ ప్రతిమ.

ఈ బొమ్మలను తయారు చేస్తున్న కళాకారులు ఎవరు? ఈ కళాకారులు పూర్వపు సంప్రదాయాలను, ఆహార్యరీతులను ఆ ప్రతిమలద్వారా వ్యక్తం చేస్తున్నారు తులా మండలానికి చెందిన ఫిలిమొనోవో గ్రామపు సమష్టి రైతులు వారు.

పూర్వపు రోజులలో గ్రామాలకు గ్రామాలే మట్టితో చేసిన కుండలు, బొమ్మలు మొదలైన వాటిని ఉపయోగిస్తుండేవి. ఆరోజులలో ఈ కుంభకారకళ బాగా అభివృద్ధి చెందింది. మట్టితో చేసినవే అయినా ఈ బొమ్మలు, ఈలలు ఆకర్షణీయంగాఉంటూ కన్నుల పండుగ చేస్తున్నాయి ఈ మట్టి ఈలను యిస్తే మురిసిపోని బిడ్డ డంటూ ఉండదు.

ఈ బంక మట్టి బొమ్మలు చూడ ముచ్చటగా వుంటూ ప్రతిచోటా తయారవుతున్నాయి కళాకారులు యిని బంకమట్టితో చేసినవి కావని అనిపించటానికి ఏ పూతలూ పుయ్యరు. మెరుగు లేవీ పెట్టి మభ్యపెట్టరు. అని బంకమట్టివని తెలుస్తూనే ఉంటుంది. కానిపాటి అందానికి అవే సాటి. అది ఈ బొమ్మల ప్రత్యేకత, విలక్షణత, ఫిలిమొనోవో హస్తకళాకారులు ఈ కళా సంప్రదాయాలను పరిరక్షించడంలోనే కాకుండా వాటిని అభివృద్ధిపరచటంలోనూ కృత కృత్యులైనారు. బంకమట్టి తీసుకొని మెత్తగా ముద్దగా చేసి, వాటికి రకరకాల రూపులను కడుతున్నారు.

మట్టితో బొమ్మను చేసిన తరువాత అటువంటి పచ్చిబొమ్మలను పదింటిని చేర్చి వాటిని కాలుస్తారు. ఆతరువాత వాటికి రంగులు వెయ్యటం జరుగుతుంది ఈ బొమ్మలను చూస్తే చాలు వాటిలో జీవకళ ఉట్టి పడుతుంది బొమ్మలదుస్తులకు చారలూ రకరకాల అలంకారాలు ఉంటాయి.

ఇప్పుడు జాలలు దుస్తువంటి వాటితో అలంకరించటం అరుదైంది కాని ఈ అందమైన బొమ్మలు అలంకార వస్తువులుగా ప్రతి గృహంలోనూ చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రతిమా నిర్మాణకళ పరిపుష్ట మవుతున్నది.

జోయా సుపిష్చికోవా

జానపద కళాభవన కార్యకర్త

బహుముఖాలుగా సహకారోద్యమ ప్రగతి

1961-62 లో దేశంలో సహకారోద్యమం బాగా అభివృద్ధి చెందింది. సహకారానికి సంబంధించిన అన్ని రకాలైన కార్యకలాపాలలోను, రెండు ప్రణాళికల కాలంలో కంటే మంచి అభివృద్ధి కనిపించింది. 1950-51 లో దేశంలో రకరకాలైన సహకార సంఘాలు మొత్తం 1.8 లక్షలు వుండగా యిప్పుడు అవి 8 8 లక్షలకు పెరిగాయి. వీటి వాటాధనం, నిర్వహణ పెట్టుబడి, రెండు ప్రణాళికల కాలంలో కంటే, ఐదింతలు పెరిగింది. ఆహారోత్పత్తిని అధికం చేయటంలో రైతులు చేస్తున్న కృషి విషయంలో వారి అవసరాలను తీర్చటంలో సహకార సంఘాలు బాగా ఉపయోగ పడుతున్నాయని యిది సూచిస్తుంది.

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార పరపతి సంఘాలు 1961-62 లో 214 942 వున్నాయి. ఆ క్రిందటి సంవత్సరం యిది 2 12 120 మాత్రం వున్నాయి. ఈ సంఘాల సభ్యత్వం పెరిగింది. 1961-62 లో వీటిలో 195.60 లక్షల మంది సభ్యులున్నారు. ఆ క్రిందటి సంవత్సరం కన్న యిది 25.19 లక్షలు అధికం.

గుజరాత్, మద్రాసు, కేరళ, ఉత్తర ప్రదేశ్ లో అన్ని గ్రామాలలోను యిప్పుడు ప్రాథమిక పరపతి సంఘాలు యేర్పాటు చేయబడినాయి మహారాష్ట్ర పంజాబ్ లో నూటికి 95 కు పైగా గ్రామాలలో యివి యేర్పడినాయి. ఒక్క ఒరిస్సాలో తప్ప మిగత రాష్ట్రాలలో నూటికి 60 గ్రామాలలో వీటిని స్థాపించారు.

పనరులు ఎక్కువగా వుండటంలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఈ సంవత్సరంలో ఎక్కువగా వ్యాపారాన్ని నిర్వహించ గలిగాయి. ఇవి 1961-62 లో ఆ క్రిందటి సంవత్సరం కన్న రూ. 25 34 కోట్లు అధికంగా అప్పులను (రూ 228 9 కోట్లు) యిచ్చాయి.

వినియోగదారుల కోఆపరేటివ్ స్టోర్సులు

దేశం మొత్తంలో వినియోగదారుల స్టోర్సులను యేర్పాటు చేయటంలో కమాభివృద్ధి సాధించబడింది ఈ పథకం అరంభించి సరిగా అరు నెలలు గూడా పూర్తి కాక పోయినప్పటికి 1963 మే అంతానికి 89 హోల్ సేల్ స్టోర్సులు, వాటికి సుమారు 959 ప్రాథమిక స్టోర్సులు, శాఖలలో సహా, స్థాపించబడినాయి.

మహారాష్ట్రలో అన్నిటిలోకీ ఎక్కువ హోల్ సేల్ స్టోర్సులు 17) యేర్పాటు చేయబడినాయి. 10 హోల్ సేల్ స్టోర్సులు, 110 ప్రాథమిక స్టోర్సులు యేర్పాటు చేయబడిన మద్రాసు కు ద్వితీయ స్థానం లభిస్తుంది మైసూరు మూడవదిగా వస్తుంది. దీనిలో 8 హోల్ సేల్ స్టోర్సులు, 126 శాఖలు యేర్పాటు చేయబడినాయి,

ఈ వెలాఖరులోగా మరో 40 హోల్ సేల్ స్టోర్సులను, సుమారు 100 ప్రాథమిక స్టోరు లను స్థాపించటానికి చర్యలు తీసుకుంటున్నారు.

హోల్ సేల్ స్టోర్సులు, వాటి శాఖలు క్రిందటి మూడు మాసాలలోను సంతృప్తికరంగా పనిచేశాయని కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖ జరిపిన పరిశీలనను బట్టి తెలుస్తున్నది. అయితే ఈ అభివృద్ధి అన్ని రాష్ట్రాలలోను ఒకే విధంగా లేదు,

ఉప్పు సహకార సంఘాలు

ఉప్పు సహకార సంఘాలను అభివృద్ధి పరచాలని కేంద్ర సమాజవికాస, సహకారమంత్రిత్వ శాఖ కొంతకాలం నుంచి ఆలోచిస్తున్నది.

ఉప్పును ఉత్పత్తి చేసే సహకార సంఘాలు 1948 లో నాలుగు మాత్రం వుండగా 1965-66 కు అవి 29 కి పెరిగాయి. 1962-63 లో దాదాపు 46 సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. ఈ సంఘాలలో సుమారు 7000 మంది సభ్యులుగా వున్నారు. 1962 లో యివి సరాసరిన 37,789 టన్నులు ఉప్పును ఉత్పత్తి చేశాయి. దేశం మొత్తం మీద ఉత్పత్తి అయిన దానిలో యిది 9.7 శాతం వుంది

వెనుక బడిన తరగతుల వారిలో సహకార సంఘాలను స్థాపించటానికి గాను యేర్పాటు చేయబడిన ప్రత్యేక నిర్వహణ బృందం, ఉప్పు సహకార సంఘాలను 1965-66 కల్లా మొత్తంలో సగభాగం ఉప్పును ఉత్పత్తి చేయగలిగేటుగా వాటిని క్రమకగా అభివృద్ధి పరచాలని సిఫారసు చేసింది. దీన్ని సాధించటానికి గాను 100 సహకార సంఘాలు ఒక్కొక్క దానిలో 200 మంది సభ్యులతో కొత్తగా యేర్పాటు చేయాలని గూడా ఈ బృందం సిఫారసు చేసింది.

ఉప్పు పరిశ్రమలో సహకార సంఘాలను పెంపొందించటానికి కేంద్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలను సమకూర్చింది ప్రభుత్వ భూమిని కేటాయించడంలోను ఉప్పు ఉత్పత్తికి లైసెన్సులను మంజూరు చేయటంలోను సహకార సంఘాలకు ప్రాముఖ్య మివ్వటం వీటిలో ఒకటి. పశ్చిమ బెంగాలు, ఒరిస్సాలో సామాన్య ధరలో 50 శాతం చెల్లిస్తే ప్రభుత్వ భూములను సహకార సంఘాలకు యిచ్చారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో గూడా యిట్టి సౌకర్యమే కలుగ చేయాలని తలుస్తున్నారు. నెన్నును చెల్లించ నవసరం లేకుండా సహకార సంఘాలను పూర్తిగా విసాయించారు.

ఉప్పు సహకార సంఘాలు పని చేస్తున్న పద్ధతిని గురించి పరిశీలనలు జరిపిన రెండు సంఘాలు వాటి నివేదికలలో సూచించబడిన వర్యలను గురించి కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖ వ్యాపారం పరిశ్రమల మంత్రిత్వ శాఖతో కలిపి చర్చించింది. అని చేసిన సిఫారసులు ప్రభుత్వం వాటా ధనం నిర్వహణ పెట్టుబడిలో సగం, నిర్వహణ అప్పులను సహకార సంఘాలకు ప్రభుత్వం సమకూర్చవలసి వున్నది. నెన్నును చెల్లించకుండా విసాయించటం గూడా జరుగుతునే వుండాలి.

ప్రభుత్వ ఉప్పు కర్మాగారాలలో నిర్వహించ వలసిన కార్యకలాపాలను ఉప్పు పరిశ్రమ తాలూకు కార్మిక సహకార సంఘాలకు అప్పగించాలని కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ సూచించింది. ప్రభుత్వ నిర్వహణ కింద వున్న హిందుస్తాన్ లిమిటెడ్ కొన్ని ఆర్థిక పరిమితులలోపలకొన్ని పనులను సహకారసంఘాలకు పూర్తిగా వదలి లేయటానికి సమ్మతించింది.

పక్కపక్కన వున్న చిన్నచిన్న సహకార సంఘాలను కలిపి పెద్దవాటినిఆర్థికవిషయాలలో బాగా పటిష్టమైన వాటిని యేర్పాటు చేయాలని ఉప్పు సహకార సంఘాలను బలపరచాలన్న దృష్టిలో నిర్ణయించారు.

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ ఉద్యమం

ఈ సంవత్సరం మొదటి మూడు నెలలోను మధ్య ప్రదేశ్ లో గ్రామీణ స్వచ్ఛందసేవాదళం వారు పెద పెద్ద నీటి పారుదల పథకాలకు, మధ్యరకం నీటిపారుదల పథకాలకుగాను 26,518 ఎకరాలకు పంటకాలువలను త్రవ్వారు. వారు ఈ పనిని పెద్ద ఉద్యమంగా పద్ధతిలో నిర్వహించారు.

ఈ గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం రక్షణ కార్మిక శాఖకు పని శాలూకు క్షామ్యక్రమంలో వ్యవసాయోత్పత్తిని పెంపొందించటానికి సంబంధించిన భూసార రక్షణ, డ్రై ఫార్మింగ్ వంటి ప్రత్యేక పథకాలకు ప్రాముఖ్యమిచ్చారు

నీటిపారుదల సౌకర్యాలను వినియోగించుకునే ఉద్యమం విషయంలో మహారాష్ట్రంలో ప్రత్యేక శ్రద్ధ వహించబడింది మహారాష్ట్రలో 1962 అక్టోబరు నుంచి 1963 ఫిబ్రవరి వరకు 93 562 ఎకరాలకు పంట కాలువలు త్రవ్వబడినాయి 1 90 458 ఎకరాలు తాలూకు పంట కాలువలు తవ్వే మార్గాలు గూడా తయారు చేయబడినాయి.

కథానిక:

రాగోదయం

రైలు కదలింది ప్లాటుఫారంనుండి విసుగు శాంత తగ్గినట్టయింది చేతిలో ఉన్న వారపత్రికను తెరిచాను, ఏదైనా కథ చదువుదామని, శాంత చదివేసరికి విసుగువచ్చింది. మూసేసి ప్రక్కన పెట్టాను. మనస్సంతా అవ్యక్తమైన ఆనందంతో ఊగి పోతున్నది ముఖ్యంగా నాన్న వ్రాసిన ఉత్తరం చదవగానే ఇన్ని రోజుల తరువాత బాలశకలించబోతుంది. కిటికీలోనుండి బయటకుచూస్తూ కూర్చున్నాను. నిండు వున్నమి వెన్నెల పకధాటిగా కురుస్తోంది నేల మీద రైలు దూరాన్ని వెనక్కు నెట్టుతూ వేగంగా ముందుకు సాగిపోతుంది. నా మనస్సులో అలోచనలన్నీ ఒక్కుమ్మడిగా ఉదయించి ఒక్కొక్కటే వెనకకు తరలిపోసాగాయి

కాలేజీకి సెలవు లిచ్చారు. ఊరికే ఇంట్లో కూర్చోవడం మనో విసుగని పించింది నాకు ఊరుకు వెళ్ళాలనీ, ముఖ్యంగా పదేళ్ళక్రితం చిన్న జాకెట్టు, పరికిణీతో, అమాయకంగా ఉండే శ్యామలను చూడాలన్న కోరిక మనసులో జనించింది. శ్యామల వరుసకు నాకు మరదలవుతుంది. చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకుంది. నాన్న మళ్ళీ వివాహం చేసుకున్నాడు. ఆ మధ్య శ్యామలకొక చెల్లాయనికూడా తెలిసింది.

కృప

చిన్నప్పటినుండి శ్యామలంటే నాకు అంతులేని ప్రేమ ఆ ప్రేమే నన్ను శ్యామల దగ్గరికి తీసుకు వెళ్ళింది.

"అత్తయ్యా!"అని పిలిచాను తలుపు తట్టుతూ.

"ఎవరూ?" అన్న మధురగళస్వరంతో తలుపు తెరచుకుంది.

ఎదురుగా ఎవరో పదెనిమిదేళ్ళ పడుచు, ఎవరోకాదు శ్యామలే! గుర్తు పట్టడంలో శాస్త్ర ఆలస్యమయింది.

"శ్యామా!" అన్నాను అనురాగ భరిత కంఠంతో.

"విశ్వం!" అంది శ్యామల ఎరుపెక్కిన చెక్కిళ్ళతో. ఒక్కసారి లోపలికి పారిపోయింది.

"పిన్ని! బావవచ్చాడే!" అంటూ అత్తయ్యను పిలిచింది.

"ఆ! విశ్వం వచ్చాడా!" అంటూ వంటగదిలోంచి వచ్చిన అత్తయ్య నన్ను చూసి "ఒరే విశ్వం? నువ్వటా! అబ్బ ఎంత పెద్దవాడి వయ్యావురా! ఇంకా అలా నుంచున్నావేమి టా! రా!కూర్చో! ఒసేయ్! శ్యామలా,నువ్వూ వాళ్ళబాటు నుంచున్నావేమిటే, బావకు నీళ్ళుతోడు పొన్నంచేస్తారుగానీ!" అంటూ అజలు జారీచేస్తూ వంటగదిలో కెళ్ళిపోయింది,

పొన్నం అదీ ముగించుకొని ఈజీ చెయిర్ లో అలా వాలాను. కాఫీ కప్పు పట్టుకొని వచ్చింది శ్యామల నాదగ్గరికి

"శ్యామా! కులాసాగా ఉన్నావా? చాలా పెద్దదానవై పోయావే? అని ప్రశ్నించాను కాఫీ కప్పునందుకొంటూ.

"కులాసాగానే ఉన్నాబావా!" అంది నెమ్మదిగా. ఆమె వదనంలో విషాదపు రేఖలు ప్రస్ఫుట మౌతున్నాయి.

మధ్యాహ్నం వరకూ వెంటతెచ్చుకున్న పత్రికలు, నవలలూ, తిరగేస్తూ గడిపేశాను.

భోజనవేళ అవగానే శ్యామలపచ్చి "భోజనానికి లేబావా!" అంది. నేను శ్యామలను చూచివ్వుతూ లేచాను.

భోజనాల గదిలో వెళ్లేసరికి, పీట మీద కూర్చున్న మామయ్య నన్నురా! విశ్వం! అంటూఆప్యాయంగాపిలిచాడు. నేను వెళ్ళాననిగాలు! రకరకాల పిండివంటలు చేశారు

మధ్యాహ్నం కాసేపువడుకుచేందుకు, పక్కవేయడానికి నాగదిలోకి వచ్చింది శ్యామల. పుస్తకం చదువుతున్న వాడి నల్లా తలెత్తి శ్యామల ముఖంలోకి చూసాను. శ్యామలతలవంచుకునిపక్కకర్చుతూంది. కనీసం నావేపు కన్నెత్తయినా చూడలేదు. ముఖమంతా ఉదాసీనంగా ఉంది. నేను వచ్చానని శ్యామల ఎంతో సంతో షిస్తుందనీ, గడచిన పదేళ్ళలో ఎన్నెన్ని విచిత్ర సంఘటనలు జరిగాయో చెబుదామని, ఎన్నో విషయాలు శ్యామలతో మాట్లాడుదామని వచ్చాను. కాని అంతా అయోమయంగా ఉంది

"ఏం శ్యామా అలా వున్నావు?ఇంట్లో ఏమైనా బాగులేదా?" అన్నాను మెల్లిగా.

"ఏంలేదు బావా! బాగానే ఉన్నా! మీరు విశ్రాంతి తీసుకోండి!" అంటూ చప్పున వెళ్ళిపోయింది

సాయంత్రం నిద్రలేచేసరికి అయిదు గంటలయింది. శ్యామలేగదిలోకి కాఫీ తెచ్చి పెట్టింది.

"ఏం శ్యామా! పొలాలవైపు అలా తిరిగి వచ్చావా?" అన్నాను

కాఫీ కప్పులు అందుకుంటున్న శ్యామల చేతులు ఒక్కసారి వణికాయి.

"ఏం శ్యామా! మాట్లాడవేం!"

"అంతటి భాగ్యానికి నోచుకున్నాబావా!" అంది శ్యామల అతికష్టంగా.

"నీమాటలు వాకర్థమవలేదు శ్యామ!" అన్నాను.

"శ్యామల ఒక నిర్జీవమైన నవ్వునవ్వి, "అవునుబావా! నీకేలా అర్థమవుతుంది! ఈ యింట్లో మీరు క్రొత్త! పనిమనిషి స్థానంలో ఉన్న నేను మీతో మీ కారుకు రాగలనా! మీతోమీ కారుకు వచ్చేభాగ్యం మంజులది. వాదికాదు?" అంటూ ఆగకుండా వెళ

గ్రహస్థితి

మిధునంలో శుక్ర రాహువులు, కర్కాటకంలో రవి, బుధులు, కన్యలో శుక్రుడు, ధనస్సులో శనువు, మకరంలో వక్రశని, మీనంలో గురువు, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు.

ఈవారం గ్రహబలం

21-7-1963 మొదలు 27-7-1963 వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక,)

మీరు దైవానుగ్రహంతోను, మీవారి గ్రహంతోను బంధుమిత్రులు కలుగజేసే ఆటంకాలు తొలగించుకుంటూ ముందుకు పోగల్గుతారు. కొన్ని సందర్భాలలో ఉపకారానికి పోతే అపకారం ఎదురౌతుంది దస్తావేజులలోను కాగితాలమీద తొందరపడి సాక్షి సంతకాలు చేయకండి పిల్లల వల్ల మనసుకు అశాంతి కల్గుతుంది. వ్యవహారాలలో మీ ప్రతికూల ప్రయత్నాలు కొనసాగవు. సమయంచూచి మీరే వారిని అదుపులో పెట్టకల్గుతారు. ఆర్థిక సర్దుబాట్లకు, శుభ కార్యనిర్వహణకు, ఆస్తిపాసులు అమ్మడం వాటి మీద ఋణములు తేవడం అవసరముంటుంది. నౌకర్ల మూలంగా కొన్ని చికాకులు కలుగు అవకాశాలున్నవి. విద్యార్థుల ప్రయత్నాలకు అవరోధాలు కల్గును వృత్తివ్యాపారాలలో స్థిమితముండదు. ఉద్యోగం సక్రమంగా సాగిపోతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4,రోహిణి,మృగశిర 1,2)

ఒక్కసారుడు మాత్రం మీకు ప్రతికూలంగా ఉన్నాడు. అప్పుడప్పుడు స్వల్ప చికాకులు తప్ప కార్యక్రమాలకు ఆటంకాలురావు. మీ పనులకు తోడ్పడేవారుంటారు. పలుగురిని కలియ కట్టుకొని సమయానుకూలంగా ఇయంపొందుతారు. కార్యవర్గపు బంధువులతో మనస్పర్థలు. అభిప్రాయ భేదాలు రావచ్చు పుణ్యకార్యాలు జరుపుతారు. పిల్లల శుభకార్యాలను గురించి ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. ఆదాయం కొంతవరకు తృప్తిగా ఉంటుంది, అవసరపు కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఆర్థిక సమస్యను గురించి కుటుంబములో మర్మరణలు రాకుండా చూచుకోండి. ఇన్‌స్యూరెన్సు కమీషన్ బేరాలకు సంబంధించిన పనులు పూర్తి అవుతాయి మాతృవర్గ బంధువుల ఆరోగ్యం బాగుండక పోవచ్చు. ఉద్యోగ వ్యాపారాలు తృప్తిగా సాగిపోతాయి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీరు సద్భావముతో అందరికేమంకోరి శ్రమ పడతారు. మీవల్లఅందరూ ఉపకారం పొందేవారేగాని; మీ అవసరానికి ఒకరూ పనికిరారు. ఆదాయం కనిపించదు. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. మొగ మాటాలకు దండుగలు పడతారు. ఆడపిల్లల వివాహాది శుభ కార్య ప్రయత్నాలు మధ్యవర్తుల సహాయంతో నిర్ణయానికి వచ్చును. మీ సహచరులలో ఒకరికి స్థానచలనము కలుగు అవకాశాలున్నవి. యంత్రములు వాహనములు అమ్మడం లాభిస్తుంది. కార్యావర్గ బంధువులతో విరోధాలు వచ్చే సూచనలున్నవి. ప్రయాణాలు చేస్తారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి, వృత్తి వ్యాపారాలలో అధికారులవల్ల చిక్కులు రాకుండా చూచుకోండి ఉద్యోగం గౌరవంగా నడిచిపోతుంది వార ప్రారంభంలో మిందులలో పాల్గొంటారు.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

మీకు బయట వ్యవహారాల ఇబ్బందులున్నా, కుటుంబంలో కల్గే ఆనందం ఆదరణ. మిగతాలన్ని చివరయాలుమరచి సంతోషంగా గడుపు కల్గుతారు. డబ్బు ఇబ్బందులుండవు బంధువులు నిందలు మోపుతారు నిరాశకి సంబంధించిన పనులు అనుకూలించును. గవర్నమెంటుకు సంబంధించిన టాక్సుల పేచీలు డబ్బు ఖర్చులో పర్దుకుంటారు ఇతరుల తగాయిదాలలో తల దూర్చకండి కుటుంబ వృద్ధుల ఆరోగ్యం బాగుండదు. భాగస్తులతో అభిప్రాయభేదాలు వచ్చును. విద్యార్థుల ప్రయత్నాలు అనుకూలించే వాతావరణం ఏర్పడుతుంది, బయటకుండి రావలసి జాకీలవల్ల విస్మయాలు వచ్చును. ప్రయాణాలలో వస్తువులు పొగొట్టు కోకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంగా ముందుకు సాగుతాయి. ఉద్యోగంలో ఆశ పెరుగుతుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీకు ప్రస్తుతం కుజుడు ప్రతికూలంగా ఉన్నాడు. ఎదుటివారి మనసును కనిపెట్టి మీరు ప్రవర్తించడం మంచిది, అధికారులతోచాలలోను, గౌరవంలోను మార్పు ఉండదు. ఎవరినీ విమర్శించకుండా మీ పనులు చూచుకొనుటవల్ల చిక్కుమాయాలు కాకుండా తప్పిపోతాయి. నూతన కాంట్రాక్టుపనుల ప్రయత్నాలకు ఆటంకాలు వచ్చును. వాడీలు చెప్పేవారిని దగ్గర చేర్చకండి. తొందరపడి ఎవరికి వాగ్దానాలు చేయడం మంచిదికాదు. అందువల్ల అవసరపు పాధ్యతలు, భారాలు పైపడతాయి. డబ్బు ఖర్చు అవుతుంది. కుటుంబ వ్యవహారాలు మీ రనుకున్నంత తృప్తిగా ఉండవు. విద్యార్థుల ప్రయత్నాలు క్రమ కల్గించును. భూముల మరమ్మతులకు డబ్బు ఖర్చు అవుతుంది. మీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి. వృత్తి వ్యాపారాలు అంత ఆశావహంగా ఉండవు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీరు నూతన ప్రయత్నాలు చేస్తారు. పరిస్థితులు అనుకూలంగా కన్పిస్తున్నా అనుమానాలు ఒకప్రక్క బాధిస్తుంటాయి.పనులు జరగడంలో అభ్యంతరముండదు. భాగస్తులతో అభిప్రాయ భేదాలు కల్గును. మధ్యవర్తుల సహాయంతో రాజీ కుదురుతుంది. కుటుంబంలో ఆరోగ్యాలు కన్పించును, జాక్టర్ల బిల్లులు, ఇతర కుటుంబఖర్చులు పెరుగుతాయి. అప్పుడప్పుడు తొందరపడి దురాభావాలు మాట్లాడుతారు. అధికారులవంటి పెద్దలను నిర్లక్ష్యం చేస్తారు. విద్యార్థులకు సంతోషవార్త లందుతాయి బంధువుల శుభ కార్యాలలో పాల్గొంటారు, గౌరవ మర్యాదలు పెరుగుతాయి. అనుకోకుండా దేవతా కార్యాయందు ఆసక్తి కలుగుతుంది, మిత్రుల బాధ్యతలు పైని పెట్టుకోకండి. వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు. ఉద్యోగంలో అనుకూలతలు కన్పించును.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీకు పనుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. శాస్త్రప్రశాంత వాతావరణంకోసం, నల్లమలలోను, విహారాలయందు కాలక్షేపం చేస్తారు. సాహిత్య రంగంలో మీ కృషి ఫలిస్తుంది. విద్యార్థుల ప్రయత్నాలు కలసివస్తాయి. వ్యవహారాలలో జయం పొందుతారు. మీ మంచితనంవల్ల విరోధులను మీ మార్గానికి త్రిప్పుకొన కల్గుతారు. గౌరవ మర్యాదలు పలుకుబడి పెరుగుతుంది. దూరబంధువులను కలుసుకుంటారు. శుభ కార్యనిర్ణయాలలో ముఖ్యపాత్ర వహిస్తారు. గర్భకోశంలో అజీర్తివంటి అనారోగ్యం కనిపించవచ్చు. అధికారుల కలుసుకుంటారు. ఆర్థికంగా ఇబ్బంది ఉండదు. అప్పోసొప్పో మీ అవసరాలకు దొరుకుతుంది. పిల్లలవల్ల సంతోషం కల్గుతుంది. ఉద్యోగంలో మంచిపేరు తెచ్చుకుంటారు. వృత్తి వ్యాపారాల్లో కాలాన్ని అనుసరించి ఇబ్బందులు రాకుండా నడిపిస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

లోగడ పడుతున్న బాధలు తొలగి గౌరవ ప్రదంగా పనులు జరుగుతాయి మీ ప్రవర్తన పది మందికి సంబంధించి ఉంటుంది. అనేక రకములైన మనుష్యులతో వ్యవహరించవలసి ఉంటుంది. కాలానుగుణ్యంగా ఎవరి దగ్గర ఎలా మసలుకోవాలో ఆ ప్రకారం చదువుకుంటూ మంచిపేరు తెచ్చుకుంటారు. గృహ భూవసతులు అమ్మడం, కొనడం లాభిస్తుంది ధన వృద్ధికనిపిస్తుంది ఖర్చుల విషయంలో గుబాళాలు తగ్గించ ప్రయత్నం చేయండి కోరుకన్నట్లే పనులు వాయిదా వేయించకోండి. వివాహాలు రాజీగా పరిష్కరించడానికి తగిన అవకాశాలు కన్పించును భాతృవర్గ బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు. వార ప్రారంభంలో నూతన వ్యక్తులతోసంప్రదింపులు జరుపుతారు వృత్తి వ్యాపారాలు మెరుగుగా ఉంటాయి ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీకు కళత్రప్రాబల్యం ఎక్కువగా కనిపిస్తుంది. దానిని చమత్కారంగా దొరకు తెచ్చుకుంటూ పనులు జరుపుకుంటారు. మీకు విసుగుదల కోపం తెప్పించడానికి చేసే ప్రయత్నాలు నెరవేరవు దైవబలం తోడుగల సూచనలు ముందుగానే గ్రహించి జాగ్రత్త పడతారు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఆదాయం తృప్తిగా ఉంటుంది. బంధుమిత్రులను సంతోష పరచడానికి ఎక్కువగా డబ్బు ఖర్చుచేస్తారు జణ్యశుభ కార్యాలలో పాల్గొంటారు బంధుత్వాలవల్ల ఆనందం కల్గుతుంది. విద్యార్థుల ప్రయత్నాలు అనుకూలించును. పాడిపంటలు తృప్తిగా ఉంటాయి. అధికారులతోవారాంతముందు జాగ్రత్తగా ఉండడం అవసరం వ్యాపారంలో మీ ప్రయత్నాలు కూడివస్తాయి ఉద్యోగంలో మాతన ఆలోచనలు చేస్తారు

మీనం

(పూర్వాభాద్ర 1, ఉత్తరభాద్ర, రేవతి)

మీరు అధికారవర్గంతో వాదనవిన పనులు చక్క చేసుకుంటారు. కంట్రాక్టు పనులు సంపాదించడానికి వస్తు వాహనాల లావాదేవీలకు గ్రహబలంఅనుకూలంగా ఉండి పాడిపంటలు అభివృద్ధిగా ఉంటాయి, మీకుపనులయందు మిత్రులు అండగాఉండి అవసర సమయాలలో సలహాలు ఇస్తూంటారు. విద్యార్థుల ప్రయత్నాలు జయప్రదంగా సాగుతవి రాబడిని గురించి కొంత ఆందోళన పడతారు చివరికి అనుకున్న ప్రకారం డబ్బు చేతికందుతుంది. దూర బంధువుల ఆరోగ్యం అంత తృప్తిగా ఉండదు. కుటుంబంలో ఆర్థిక సర్దుబాట్లు గురించి స్వల్ప వాగ్వాదాలు వచ్చే సూచనలున్నవి. దయాదాక్షిణ్యాలవల్ల బాధ్యతలు పెరుగుతాయి వృత్తి వ్యాపారాలలో పోటీలు ఎదుర్కొంటూ ముందుకు పోగల్గుతారు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

మీ ప్రశ్నకు జవాబు

కో. శ్రీ (చుడిబజార్) ప్యాసవుతుంది.

ఎం. లింగన్న (నిర్మల్) పైపురం మార్చి వాటికి ఉద్యోగం దొరుకుతుంది

ఎ. ఎ. శాం. రా. (బోడంగల్) వైద్య విద్యలో సీటు దొరుకుతుంది

పా. లా రా. (ఆలూరు) మీకు స్థిరమైన ఉద్యోగం 20 వయసులో వెంటనే వివాహం.

యం. వై. స్వా. (హైదరాబాదు)జాతకం పేరు ప్రతిష్టలు తెచ్చుకునేది మీ ప్రయత్నం జయమవుతుంది

అం. వె. ఇం రెడ్డి(అచ్చపేట)పైసంవత్సరం పరీక్షలో జయం కల్గుతుంది.

రా. రా. చం రా (ఊటపల్లి) దగ్గరగా ఉన్న సంబంధమవుతుంది.

క. చం(హైదరాబాదు) తప్పక జయమవుతుంది.

శ్రీ యెం. మోం(దంచల్ గూడ)ఉద్యోగం స్థిరంగా ఉండును. మీ దోషంవల్ల సంతానం అలస్యమైనది. పైనంవత్సరం పురుష సంతానం.

బా వె. రా (చేబ్రోలు) వచ్చే సం॥రం ప్రస్తుత ఉద్యోగంలో అభివృద్ధి కనిపిస్తుంది.

పొ. చం. మో (ఆలూరు) మీకు 43 వయసు నుంచి యోగ ప్రారంభం. ముందు సుఖపడతారు

బో. కృ రా (రామగోపాల్ పేట) మీ కుమార్తె సుఖముగా ఉన్నది. వచ్చే ఫిబ్రవరి తరువాత సంవత్సరాది లోపల ఆమె ఉనికి తెలుస్తుంది.

బు. ల రా (నిజాబాదు) మీ సహవాసమువల్ల పెద్దలకు కోపము మీ మనసు మార్చుకొంటే భవిష్యత్తు బాగుంటుంది

రో. రా కృ. మూ(గోరంట్ల) నెలలోపల వస్తుంది.

మా. ధ రా(విద్యానగర్) మార్చిలో కట్టండి

కొ. హా శి. రా (నలకుంట) రిటైర్మెంట్ అవకాశములుండవు, ప్రమోషన్ పైసంవత్సరం. సంతానము అప్పుడే.

ల సం(గాసుమండి) గుడ్డల వ్యాపారం లాభిస్తుంది.

తి. గం. ధి. రా(శీతాఫలమండి) ఎండమావులను నమ్మకండి. పైచదువుకు ఆటంకాలు వచ్చును.

కంగళ్(సరూర్ నగరం) వివాహానికి కొంత ఆలస్యముంది

ఝాం. రాణి (సరూర్ నగరం) మార్చిలోపల వివాహమగును. విద్యకు ఆటంకములు వచ్చును.

ఎ. వెం. చారి(హైదరాబాద్) కేసు తో జయం పొందుతారు

గ వి. జా(కోహిర్) ఆయుషు 69 సంవత్సరములు. వ్యాపారసంబంధంలో జీవితం గడుస్తుంది.

మన (చార్ మహాల్) వచ్చే సంవత్సరం నుండి మంచిరోజులు ప్రారంభమగును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టిన స్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేదీ ....
విలాసము ....

అమ్మ పిలుస్తోంది!

(శివ పేజీ తరువాయి)

వాళ్ళుకారు....బోజనానికి ఎప్పుడో పిలిచేవారు....వారు పిలిస్తే వెళ్ళేది....పిలవని రోజు ఉపవాసం చెయ్యాల్సి వచ్చేది....వాళ్ళు పినిమాకెళ్తే, నేను యింటికి కావలా....యింటిపనులు చేసి పెడ్తూ ఉండాలి....కూరలు—నరకులు వగైరాలేనే....వదినప్రతిదానికీ విసుక్కోవేదిచిర్రుబుర్రులాడేది .... అయింట్లో ఉండడమే ఒకభాగంగా ఆమె భావిస్తూ ఉన్నట్లు కనిపించేది చెల్లీ!....

ఎలాగైనా చదువుకొనే గీతంటూ లేదు, ఎక్కడైనా చిన్న నౌకరీలయినా సంపాదించుకొంటే చీదరింపులూ చీత్కారాలు మొదలయినవాటినుండి తప్పించుకొని జీవితకు తిరిగ్గా విడిగా కూర్చుని చదువవచ్చని అనుకొనిఉద్యోగాన్వేషణలో పడ్డాను చెల్లాయ్!.

పోనీ ఏదో పెద్ద డిగ్రీవున్నది— అయినా ఉద్యోగం దొరకలేదు.టూ వాపోయినా ఒక అర్థం పర్థం అంటూ ఉంటుందిగాని,నా జాన్ మెట్రిక్ క్వాలిఫికేషన్‌కు ఉద్యోగం దొరకలేదో అంటూ గగ్గోలు చెయ్యడంలో అర్థంలేదని తెలిసి మేదలకుండా ఊరుకొన్నాను. ఉద్యోగం కోసరం పడ్డపాట్లు అన్నీ విఫలమైనాయి, యింట్లో పేడసరపు మాటలు, ఎద్దేవలూ ఎక్కువైనాయ్.

"మాపాలిట ఒకడు దొరికాడు తల్లీ! కష్టపడి సంపాదించినదంతా అలా వాడి మొహాన పోసాం....చివరికి తప్పి కూర్చున్నాడు చెవిన! వాడికేం అటుఉద్యోగ్యం లేదు.... తేరగాతినడం... తిరిగి తిరిగి చివరకి భోజనానికి కొచ్చి పడుకోవడం....ఒకరోజున నేను గడపవాకిట్లోకి వదిన ప్రక్కయింట్లో ఆమెతో అంటున్నది. తలకాయవంచుకొని వాగదిలోకి వెళ్ళిపోయాను—రగడపెంచే అభిమతంలేదు నాకు ఆరోజున పడ్డబాధ యింతాఅంతా కాదు నీ అన్నయ్య పరిస్థితి నీవే అర్థం చేసికోవాలి. నన్నర్థం చేసికోని నాలుగు తియ్యటి మాటలుచెప్పి ఓదార్చేనీలాంటి చెల్లెలుండడమే నాకు పరమభాగ్యం.... నా గురించి ఆయింట్లో మాట్లాడుకొనే మాటల్లో పైన చెప్పింది. ఒక్కటి మక్కువ చెప్పాను. అలాంటిని యింకెన్నో చెప్పలేదు. నా పరిస్థితి నీకు తుణ్ణంగా అవగాహన కావడానికి యింత చాలు నను కొంటాను.

"వాడి మొహానికి తోడు కాఫీ కూడానా!....ఒకరోజున పిల్లల్ని కసురుకొంటూంది....నాకాయిరి కాఫీ యే అని అడిగినట్లున్నారు వాళ్ళు....కాఫీకి కూడా నాకాకుఅంటూఉండాలి మరి.... నాకు ఆశాపాకు ఎక్కడిది!

"సంపాదించేదొకళ్ళూనా — తేరగా అరగించేదొకళ్ళూను—"

"నేం — రాజాగారి బిడ్డనా— రోజురోజుకీ మకు మారు బలిసిపోతోంది" జ్వరంవచ్చు అర్ధరాత్రుల్లా నరకయాతన పడి, నిద్రనుండి లేవలేదని తనకు తెలిసి కూడా వదిన అన్నమాట విని తల్లి తరువాత తల్లి అంతట ఆమె, పరిస్థితి అర్థం చేసికోకుండా యిలా నిర్లక్ష్యంగా మాటలు వినిపించేసిందంటే, నేను అయింట్లో ఎంత ప్రతి బంధకం అయినానో, నేనిలాబయటకునిష్క్రమించేయడానికి ఎలాంటి పరిస్థితి, వాతావరణం పుట్టివుండిందో పూర్తిగా తెలుస్తూ నేకుంది.

పైనాపి నీకు ఉదాహారణకోసరం మాత్రం చెప్పినమాటలు అంతకన్నా బాధాకరమైనవని యింకా ఎన్నో బ్రాయలేవన్ని ఉన్నాయ్....అవన్నీ బ్రాసి నీకు యింకా యివ్వదలచుకోలేదు చెల్లి!

అక్కడ ఉన్న కొద్ది రోజురోజుకూ నా పరిస్థితి విషమించిపోతోంది అక్కడి వాతావరణానికి నేను తట్టుకోలేకపోతున్నాను, యింకా వారికే అంటిపెట్టుకొని పడిఉండి వారికి భారంగా ఉండదలచుకోలేదు. అక్కడేఉండి యింకా చేయగలిగింది కూడాలేదు. చేయగలుగుతానేమోనని చేసిన ప్రయత్నాలు చేయగలిగే దేమీలేదని మొదలే ధృవపరిచే సిన్సై అక్కడ ఉన్నకొద్దీ అవమానపు పోట్లు భరించలేక పోతున్నాను అక్కడ చేయగలిగిందేమీ లేనప్పుడు యింకెక్కడైనా చేయగలిగిందేమైనా ఉందేమో చూద్దామనే అశతోనే ఈ ప్రయాణం .... ఎక్కడికెళ్తున్నానో నా గమ్యస్థానం ఏమిటో ప్రస్తుతం నీకేమీ బ్రాయలేను చెల్లాయ్ .... నాకే తెలియదు....నీకేంచెప్పేది, యింటి దగ్గరి ఆ వాతావరణంలో నా మనస్సుకు శాంతి సుఖం లేకుండా పోయినై సుఖ్యంగా బాటి అన్వేషణలోకి నా యోగమనం. నేనిక అక్కడ ఉండలేను. చదువుమానేసి ఆరేళ్ళు కావస్తోంది. యింకా చదువుమాని ఆశలేదు.... కనీసం ఇంకెక్కడయినా జాజీవితం వేళ్ళదీసి కొంచామనే ఆశతోనే యీ వయసం మంచిరోజులువస్తాయనే ఆశ .... మానవుడు ఆశాజీవి....కదూ!చెల్లి!.

ప్రతికి జాగుండి నేనే ఆశతో యిలా అంతూపొంతూ లేని గమ్యస్థానానికి ప్రయాణం కట్టాను ఆ ఆశఫలిస్తే తప్పక నంతోషంతో ఉత్తరం బ్రాస్తాను చెల్లాయ్.

యింతలో నా చెల్లెలు ఒక యింటి మనిషయితే చాలా సంతోషిస్తానన్నా అమృతమూర్తి అయిన నా చెల్లెలికి తప్పకుండా అవసరంలేనంటి బాధగారు పడస్తారులే! పరిమళ భరితమైన మీ జీవన కుసుమలో, సౌగంధం వెదజల్లుతూ మీ జీవితం పన్నీటి జల్లులా ఆహ్లాదంగా సుఖ ప్రదంగా ఉండాలని, నీ నిర్వాగ్యుడైన అన్నయ్య. హృదయపూర్వక అమృతా శీర్వచనం!

నేను అదృష్ట హీనుడిని....నర్వం వాళ్ళే అనుకొన్న అన్నా వదినలకు భారమయ్యాను;పవంచానికే భారమయి పోతానసే భయం కలుగుతోంది నాకు ఆ భయాన్ని తేల్చుకోవడానికే యీ తెగింపు....మరినా అదృష్టం ఎలాఉందో తెలియదు .... అంతమరీ పవంచానికి కూడా భారమయ్యే పరిస్థితివస్తే మా అమ్మకు మటుకు భారం గానుగా? అందులో నేనంటే మాఅమ్మకు లోకెక్కడ ప్రేమట చెల్లాయ్ చెప్పగా విన్నాను....అమ్మదగ్గరకు వెళ్ళిపోతాను— అమ్మ పిలుస్తోంది నన్ను.... యిప్పటికి రెండు సార్లు పిలిచింది.... నాని నాకు యిక్కడ పిరీ పాగిద్దామనే ఆశలోలేదు.... కొన్నాళ్లు ఎదురుచూచి, యిక నేను యీ ప్రపంచంలో ఉండడం అవసరం అనిపించి నప్పుడు అమ్మ ఎలాగో పిలుస్తోంది....వెళ్ళి పోతాను— చెల్లి! ఈ అన్నయ్యను మాత్రం మరువకు నా గురించి ఈరికే మనసు పాడు చేసుకోకు— ఏమీ భయం లేదు. యింకెప్పుడు కలుగుతుందో నా చెల్లాయిని చూచే భాగ్యం! .... ఇక ఉంటానమ్మా—

దీవెనలతో— నీ అశాభగ్యుడైన అన్నాయ్!

రామం—

రాగోదయం

(4వ పేజీ తరువాయి)

జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటాను." అంటూ బ్రద్ధలైన హృదయంతో బయటికి వచ్చేశాను,

వెనకనుండి "బాబా!" అన్న పిలుపు నన్నిగా వినపడింది. కాని అలాగే వచ్చేశాను.

ఆ రాత్రి ఎంత ప్రయత్నించినా నిదుర పట్టలేదు. శ్యామల గురించి ఎన్నెన్నో తీయని కలలు కన్నాను. ఎన్నెన్నో ఊహాసౌధాలు నిర్మించుకున్నాను. కాని అన్నీ గాలిలో మేడలయ్యాయి. అనుకున్నదొకటి. అవటలో తున్న దింకొకటి.

ఆ మరుసటి దినమే యింటికి వచ్చేశాను. అంత తొందరగా తిరిగి వచ్చినందుకు ఇంట్లో అమ్మా నాన్న ఆశ్చర్యపోయారు. "వెనరోజులుంటానని చెప్పి రెండు రోజుల్లోనే తిరిగి వచ్చేశావేమిట్రా!" అన్నారు.

నేను మౌనంగానే ఉండిపోయాను.

"పరేగాని నీ శ్యామలతో పెళ్ళి కుదురు ఎలా ఉందిరా? నీకునచ్చిందా"

"శ్యామల గురించే నామ్మా మీరడిగేది?" అన్నాను.

"నీ! చదువు సంధ్యలేని ఆ దిక్కుమాలిన దాన్ని నీకు పెళ్ళి చేస్తానట్రా? దాని విషయం కాదురా! మంజుల విషయం నేనడిగేది!"

నాకు కోపం కట్టలు తెగింది. "అమ్మా!" అని అరిచాను. శ్యామలను మాత్రం తిట్టకు. నేను మంజులను పెళ్ళి చేసుకోను. శ్యామల తప్ప ఇంకెవరూ నాకిష్టంలేదు.

ఈ దుర్బుద్ధి ఎలా వచ్చిందిరా!" "అంటూ నాన్నగారు మండిపడుతూ గదిలోంచి బయటకు వచ్చారు "నీ వు శ్యామలను పెళ్ళాడితే ఈ ఇంట్లో ఒక్క క్షణం ఉండకూడదు. నా ఆస్థిలో చిల్లిగవ్వకూడా దక్కదు. అంతే!" బాగా ఆలోచించుకో!" అన్నారు.

"అయినా పర్వాలేదు! ఇప్పుడే వెళ్ళిపోతాను." అంటూ గుడ్డలన్నీ సర్దుకొని ఆ రాత్రే మద్రాసు రైలెక్కాను. రైల్లో కూర్చున్నానేగాని నామనసులో అలజడి ప్రారంభమయింది. అశాంతి చెలరేగింది నే నెక్కడి కెళ్ళాలి? ఏం చేయాలి? ఎలా బ్రతకాలి?" అన్న ఆలోచనలే నా మనస్సును మరింత కలవరపెట్టసాగాయి. మద్రాసులో నాకు తెలిసిన మిత్రుడొకడు కలిశాడు. నా పరిస్థితంతా వినిపించాను. అతడు తన దగ్గరుండమన్నాడు. ఉద్యోగం చిక్కేవరకు.

అతనికి వేనెన్నో కృతజ్ఞతలు తెలుపుకున్నాను ఆతర్వాత ఉద్యోగం గురించి నానా రకాలుగా అన్వేషించాను. చివరకు అతి ప్రయత్నమీద ఇన్సూరెన్సు కార్పొరేషన్‌లో గుమాస్తా ఉద్యోగం చిక్కింది జీతం మొత్తం నాటయిరప్ప దాపాయలు. రోజులు సాగిగా గడిచిపోతున్నాయి. ఎంతో నిర్వేదం పరచుకున్నా, మనస్సాంతి లేదు. నాన్నకు ఉత్తరం రాసేశాను. ఉద్యోగంలో చేరానని, అందుకు చాలా సంతోషించామని వెంటనే ప్రత్యుత్తరం వచ్చింది నాన్న దగ్గర్నుంచి. ఆతర్వాత నెలరోజులకు నాన్నగారి వద్ద నుండి ఒక ఉత్తరం వచ్చింది. అందులో మంజుల నన్ను పెళ్ళిచేసుకోవానికి, ఏమాత్రం అంగీకరించలేదనీ, తా నెవరో తనసిల్దార్ ఆ బాబాయి ని ప్రేమించిందనీ, శ్యామలను నా కిచ్చి వివాహం చేయడానికి ఉభయులు సమ్మతించారనీ, వచ్చే నెల్లో పదోతారీఖు మూహూర్తం పెట్టించారనీ, నన్ను జీవం తిసుకోగానే నిలువు పెట్టి రావలసిందిగా కోరుతూ నాన్నగారు వ్రాశారు. ఆ ఉత్తరమే నా జీవితంలో తిరిగి రాగోదయంచేసి నాశ్యామలను శాశ్వతంగా నా దానిన్నిగా చేసేందుకు తీసుకు పోతున్నదినోజు—

"టికెట్ ప్లీజ్!" అన్న టి, సినిమాటలు నన్నీ లోకంలోకి తెచ్చాయి—

చైనాలో మనఃప్రక్షాళన కార్యక్రమం

(శివ పేజీ తరువాయి)

కార్మిక సరస్కరణ కేంద్రాలున్నాయి. అక్కడ జాతీన, ప్రశ్నల పరంపరలు తప్పవు. అనుకూల్యం ప్రదర్శించకపోతే ప్రాణానికే మోసం తప్పదు.

తిరోగమనం

మనః ప్రక్షాళన ఫలితాలు శాశ్వతంగా నిల్చిపోతాయా? దీనికి సమాధానం పరిస్థితులను బట్టి నిలుస్తాయి. నిలవవు అనికూడ చెప్పాలి. వర్గ పార్టీ ప్రాబల్యం క్రింద వున్నంత కాలం తన పూర్వపు అభిప్రాయాలను, మానసిక భావాలను తిరిగి తెచ్చుకో జాలడు నిర్దాక్షిణ్యంగా పాతమారుస్తా డన్న భయం పెంటాడు మంది కాబట్టి కొత్త సిద్ధాంతాలకు లొంగిపోతాడు.

వారి ప్రభావపు ముసుగునుంచి బయట పడిన, పనట కలలవంటి తన అనుభవాలను దూరమై పూర్వపు ఆలోచనలను పూర్వపు వ్యక్తిత్వాన్ని తిరిగి పొంది గలుగుతాడు

హాంకాంగ్‌లో నేను కలుసుకున్న అనేక మంది చైనీయులు భావ సంస్కరణను గురించి కడు విపాదిత తరితమైన గాథలు చెప్పుకొచ్చారు. అయితే అద్భుత వార్తు వారు ఆ విషవలయాన్నుంచి బయటపడి పూర్వపు సుఖజీవితాన్ని గడుపుతున్నారు. అప్పుడప్పుడు అక్కడి దారుణ సంఘటనలు జ్ఞాపకం వచ్చి నప్పుడు వెర్రి చూపులు. వెళు వణుకు వస్తాయి. వారి ముఖాలపై గల ముడతలు తాము అనుభవించిన యమయాతనల ఛాయలు

నేటి చైనాలో రెండూరెండూకలిస్తే నాలుగు కాదు. మావో ఎంతంటే అంత మీరు కాదంటే మీపని అయిందన్న మాటే.

విజ్ఞాన విశేషాలు

పాశ్చాత్య దేశాలలో గుల్ల గోడలుకట్టి భవనాలు

నిర్మించడం పరిపాటి. కాని మనదేశంలో గుల్ల గోడలకు మోజులేదు. గట్టి గోడలకన్న గుల్ల గోడలవల్ల భవనాలకు ఎక్కువ సౌకర్యం ఉన్నమాట నిజమే కాని. వాటి నిర్మాణపు ఖర్చుకూడా హెచ్చు.

గుల్ల గోడల నిర్మాణపుఖర్చునుతగ్గించి మనదేశంలో కూడా గుల్ల గోడలతో భవన నిర్మాణం పూనేటట్లు చూడడానికి రూర్కీలోని కేంద్ర భవన నిర్మాణ పరిశోధనా సంస్థలో ప్రయోగాలు జరిగాయి.

ఈ సందర్భంగా 20 సెంటీమీటర్ల మందమూ 5 సెంటీమీటర్ల లోలూగల గుల్ల గోడనుకట్టి, ఈ సంస్థలో ప్రయోగాలు జరిపారు.

గుల్ల గోడలుకూడా దృఢంగా వుంటాయనీ, వాటిపై రెండు అంతస్థులభవనాలను నిర్మించవచ్చుననీ, యీ గాలి హెచ్చు అంతస్థుగల భవనాలలో పలు యీరకం అడ్డుగోడలు నిర్మించవచ్చుననీ యీ ప్రయోగాలు నిరూపించాయి.

ఈరకం గోడలు నిర్మిస్తే భవనాలలో ఉష్ణప్రసారం, ప్రతిధ్వని గట్టిగోడల భవనాలలోకన్న తక్కువగా వుంటుంది. అంతేకాదు, ఇటుకలూ, సున్నం కూడా బాగావు 20శాతం ఆదా అవుతాయి. స్థలంకూడా కలిసివస్తుంది, వర్షజలం లోపలికి జరగడానికి అవకాశం లేనందున లోపలి పగిసీ చెడదు.

కాపీ మేస్త్రీ 8 గంటలకాలంలో 40 చదరపు అడుగుల యీదకం గోడను కట్టగలడని కూడా తేలింది. 9అంగుళాల గట్టి గోడలు నిర్మాణానికయ్యే ఖర్చు కన్న యీ రకం గోడల నిర్మాణానికి ఖర్చు 18 శాతం తగ్గుతుంది కూడాను.

కొబ్బరి పొట్టుతో అట్టలు

పొడిగావున్న కొబ్బరి పొట్టుతో అందమైన అట్టలను తయారు చేయవచ్చునని కేంద్ర భవన నిర్మాణ సంస్థలో జరిగిన పరిశోధనలవల్ల తేలింది. ఇవిచ్చిదంగా వుంటాయి. మన్ని ఎక్కువ తయారీ ఖర్చు స్వల్పం, ఈ అట్టలను ఇళ్ళలో అడ్డుగోడలుగానూ, కప్పులుగానూ, వాడవచ్చును.

కొబ్బరిపొట్టు అట్టలతయారీకి కృత్రిమ రెసిను 1/2 శాతం చాలు. మామూలు అట్టల తయారీకి 6 నుంచి 10 శాతం వరకూకృత్రిమ రెసిను అవసరమవుతుంది. 1,9 సెంటీ మీటర్ల మందంగలఒకచదరపు మీటరుఅట్టకు ఉత్పత్తి ఖర్చు 3 రూ. 11 న.పై.లు, బ్రిటనులో యీ అట్టలకుధర రూ.8.3 నుంచి రూ. 10 వరకూ వుంది.

కొబ్బరి తోటలు హెచ్చుగా ఉన్న దేశాలలో ఇండియా ఒకటి మనదేశంలో సాలీనా కొబ్బరి కాయలు దిగుబడి దాదాపు 800 కోట్లు. ఈ